## SSC Public Examinations
## Telugu Model Paper
## Paper - I

**Time : 2 ½ Hours ]** **PARTS – A & B** **[ Max. Marks : 50**

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself.

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks : 30**

**I.** ఈ క్రింది పద్యాలలో <u>ఒక దానికి</u> ప్రతిపదార్థం వ్రాయండి. 4

1. అతండట్లొషధ హీనుండై నిజపురీ యాత్రా మిళత్కౌతుకో
ద్ధతిఁ బోవన్ సపది స్ఫుటార్తిఁ జరణ ద్వంద్వంబు రాకుండినన్
మతిఁ జింతించుచు నవ్విధం బెఱిఁగి హా! నన్నిట్లు దైవంబ! తె
చ్చితె యీ ఘోరవన ప్రదేశమునకున్ సిద్ధాపదేశంబునన్.

2. ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృథా భ్రాంతి; మీ
వ్యవసాయంబ గడించిపెట్టవలె మీ వాల్లభ్యమున్; మీనమే
ష వివాదంబుల కాలమేగె సమరోత్సాహమ్మునం బేర్చి మీ
భవమున్ ధన్యముఁ జేసికొండు మిము నొంపన్ బుట్టి లేఁడెవ్వఁడున్.

**II.** ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> భావాన్ని వ్రాయండి. 2

3. జ్వలనంబు వాయు వశమున
ధొలఁగుడు జీవనము మాకు దొరకొను గృధ్రం
బుల సంశయ యుత కార్యం
బులు గర్తవ్యములు నియతములు వర్జ్యమ్ముల్.

4. గౌళి నాల్క మీది కంటకమ్ములలోన
చిక్కుకొన్నయట్టి చిన్న పురుగు
అంధకార మందు ఆటాడు దీపంబు
మరు నిముసము నందు మడియగలదు.

**III.** ఎ. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

5. పెక్కు భంగులు వివేకభ్రష్ట సంపాతముల్.

6. మట్టి దివ్వె నిలుచు మాట కల్ల.

బి. ఈ క్రిందివానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

7. ఎవరికి వారే యమునా తీరే.

8. స్వయం కృషి, ఆత్మ విశ్వాసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు.

**IV.** ఈ క్రిందివానిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 2

9. తమ యుదకంబులన్నదులు ............ శుభోదయా!

10. భువనైక ప్రభుడైన ............ జీమూతముల్.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి, **2 × 4 = 8**

11. జడివాన వల్ల కలిగిన బాధ లెటువంటివి?

12. జైలు పాలయిన యువకుడు మేఘునితో పలికిన పలుకులేవి ?

13. మహాత్ముడు జాతికిచ్చిన సందేశం ఏమిటి ?

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. **2 × 4 = 8**

14. వింకిల్‌ను ఆశ్చర్యపరచిన వస్తువులేమిటి ?

15. వదరుబోతు, సాక్షి వ్యాసాల తారతమ్యాన్ని వివరించండి.

16. అంబేద్కర్ తన లక్ష్యాలలో ఎలా కృతకృత్యుడయ్యాడు?

**VII.** ఈ క్రింది ప్రక్రియలలో ఒకదానిని గురించి తెల్పండి. 2

17. పీఠిక

18. జీవిత చరిత్ర

indiavidya.com

Time : $\frac{1}{2}$ Hour ] **PART – B** [Max. Marks : 20

**I.** ఈ క్రింది పద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి రెండు వాక్యాలలో వ్రాయండి. 1

1. సందేశం
2. స్ట్రీట్ చిల్డ్రన్

**II.** ఈ క్రింది గద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి తెల్పండి. 1

3. రంగస్థలంపై సమయస్ఫూర్తి
4. ఊతపదాలు – వ్యర్థ పదాలు

**III.** ఈ క్రింది పద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

5. ఓరుగల్లు
6. ప్రవరుని స్వగతం

**IV.** ఈ క్రింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

7. అంపకాలు
8. చేనేత దృక్పథం

**V.** ఈ క్రింది పాత్రలలో ఒకదాని స్వభావం తెలపండి. 1

9. జరిత
10. రిప్‌వాన్ వింకిల్

**VI.** ఈ క్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలను వ్రాయండి. 1

11. మేఘము
12. పక్షి

**VII.** ఈ క్రింది వానిలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థం వ్రాయండి. 1

13. కూలంకష
14. పవనాంథసులు

**VIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి అర్థం వ్రాయండి. 1

15. పూప 16. కరేణువు

**IX.** ఈ క్రింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయండి. 1

17. వ్యవసాయం 18. ఘనరసం

**X.** ఈ క్రింది వానిలో ఒక విగ్రహవాక్యాన్ని సమాసంగా కూర్చండి. 1

19. కళికల వంటి దీపాలు
20. దయ అనెడి వర్షం

**XI.** ఈ క్రింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయండి. 1

21. విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం
22. ద్విగు సమాసం

**XII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయండి. 1

23. ఎయ్యది
24. వాఙ్మయము

**XIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధికార్యం వ్రాయండి. 1

25. అణ్వస్త్రం
26. ముద్దరాలు

**XIV.** ఈ క్రింది వానిలో ఒక దానికి వికృతి రూపం వ్రాయండి. 1

27. ముకుళము
28. ప్రతిజ్ఞ

**XV.** ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రకృతి రూపం వ్రాయండి. 1

29. సద్ది
30. కబ్బము

**XVI.** ఈ క్రింది పద్యపాదానికి లఘు గురువులు గుర్తించి గణ విభజన చేయండి. 1

31. శ్రీ గురియింప సంగరము సేయుడు త్రోయుదు
మాతృ దుఃఖమున్.

..............................................

**XVII.** ఈ క్రింది వానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయండి. 2

32. శార్దూలము
33. తేటగీతి

**XVIII.** ఈ క్రింది పద్యపాదాలలో గల అలంకారాన్ని గుర్తించండి. 1

34. దిక్కరిణీ బృంద మొక్కట యీనిన
పిల్లలు దివిఁ బ్రసరిల్లెననగ

..............................................

**XIX.** ఈ క్రింది వానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయండి. 1

35. ఉపమాలంకారము
36. ఛేకానుప్రాసము

indiavidya.com

# SSC Model Papers
## Telugu Paper - II

**Time : $2\frac{1}{2}$ Hours ]** **PARTS – A & B** **[ Max. Marks : 50**

**Time : 2 Hours ]** **PART - A** **[Marks : 30**

### మొదటి భాగము

**అ) ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** 5

1. పార్వతీశం ఇంగ్లాండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని ఊహించాడు ?
2. పార్వతీశం మన దేశ పరిస్థితులను ఏ విధంగా బాగుపరచాలని అనుకొన్నాడు ?

**ఆ) ఈ క్రింది వానిలో ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** 3

3. చెన్నపట్నం సత్రంలోని నల్ల బ్రాహ్మణుడు.
4. నిడుదవోలు స్టేషన్‌లో టికెట్లు ఇచ్చే గుమస్తా.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** 3

5. కొలంబో నుండి పార్వతీశం తన తండ్రికి రాసిన ఉత్తరం ద్వారా మీరు తెలిసికొన్నదేమిటో తెల్పండి.
6. ఆడవాళ్ల టోపీ కొని పార్వతీశం పడిన బాధలను బట్టి మీరేమి గ్రహించారు ?

### రెండవ భాగము

indiavidya.com

**అ) ఈ క్రింది సన్నివేశాలలో ఒకదానిలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** 3

7. బేసిన్ బ్రిడ్జి స్టేషన్ టికెట్ కలెక్టరు స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?
8. ట్యూటికోరన్‌లో సామాను తనిఖీ చేసే అధికారి స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?

**ఆ) ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా పూరించండి.** 3

9. అబ్బాయీ మీ తెలుగు దేశంలో చిన్న కథ ఉంది. ఒకశాస్త్రులుగారు ............ ఫరవాలేదు చెప్పండి అన్నాను.
10. నా పేరు స్టీమరు మీద నున్న వాళ్ళెవళ్ళూ నోట పట్టలేకపోయారు. ............ కిటికీలో నుంచి అవతల పారేశాను.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన పదిహేను వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** 5

11. మాతృభాషలో విద్యా బోధన.
12. నీకు నచ్చిన కవి.
13. ఎయిడ్స్ వ్యాధి – నివారణ చర్యలు.

**ఈ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన లేఖ వ్రాయండి.** 5

14. వేసవి సెలవులను ఎలా గడపాలనుకొంటున్నావో తెలుపుతూ మిత్రునికి లేఖ.
15. నీవు చేసిన విహార యాత్రను వర్ణిస్తూ మీ తండ్రికి లేఖ.
16. ఉపకార వేతనం మంజూరు చేయమని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి లేఖ.

**ఉ) ఈ క్రింది జాతీయాలలో మూడింటిని సొంతవాక్యాలలో ప్రయోగించండి.** 3

17. ఆరు నూరైనా 18. పగటి కలలు 19. కుదుటపడు 20. గొడ్డలిపెట్టు 21. విచ్చలవిడి

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

## మొదటి భాగము

అ) **ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో అగ్రగణ్యుడు. వీరి ఆస్థానంలో అష్ట దిగ్గజములనే పేరుతో ఎనిమిది మంది కవి పండితులుండేవారు. వారిలో అల్లసాని పెద్దన మొదటివాడు. ఈయన "మనుచరిత్రము" అనే ప్రబంధమును వ్రాశాడు. శ్రీకృష్ణదేవరాయలు తాను స్వయంగా కవి, కళాపోషకుడు. ఈయన "ఆముక్త మాల్యద" అనే ప్రబంధాన్ని వ్రాశాడు. దీనికి "విష్ణుచిత్తీయము" అనే నామాంతరం ఉంది. ఈయన ఆస్థానంలో "వికటకవి" అనే పేరుగాంచిన తెనాలి రామకృష్ణ కవి "పాండురంగ మాహాత్మ్యము" అనే కావ్యాన్ని వ్రాశాడు.

ప్రశ్నలు :

1. విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో అగ్రగణ్యుడు ఎవరు ?
2. అష్ట దిగ్గజములలో మొదటివాడు ఎవరు ?
3. "ఆముక్త మాల్యద" కు గల నామాంతరమేమి ?
4. తెనాలి రామకృష్ణ కవి రచించిన కావ్యమేది ?

ఆ) **ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

తల్లి దండ్రి మీద దయ లేని పుత్రుండు<br>
పుట్ట నేమి వాడు గిట్టనేమి<br>
పుట్టలోన చెదలు పుట్టదా ! గిట్టదా!<br>
విశ్వదాభిరామ! వినురవేమ!

ప్రశ్నలు :

5. ఎవరి మీద దయ కలిగి ఉండాలి ?
6. చెదలు ఎక్కడ పుట్టి గిట్టుతుంది ?
7. దయ లేని కుమారుడిని కవి దేనితో పోల్చాడు ?
8. ఈ పద్యాన్ని రచించిన కవి ఎవరు ?

## రెండవ భాగము

అ) **ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి.** 2

9. పురుషుడు న్యాయము తప్పక విద్యాధనంబులు గడింపవలెను.
10. ఈ పరతంత్ర జీవనమునెట్లు భరింతురు ?

ఆ) **ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి.** 2

11. రచయిత బొండుమల్లెలమ్మి ధనికులను దోపిడీ చేయదలిచాడు.
12. లక్ష్మీబాయి తల్లిదండ్రులు పెట్టిన పేరును కూడ నిలుపుకోలేక పోయింది.

ఇ) **ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి.** 2

13. జరితారి తల్లితో "అమ్మా నీవు బ్రతికి యున్న మా వంటి పుత్రులను పొందవచ్చును" అని అన్నాడు.

ఈ) **ఈ క్రింది వాక్యంలో క్రింద గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరగ వ్రాయండి.** 1

14. స్థానం నరసింహారావుగారు <u>స్త్రీ పాత్రలతో</u> నాటకరంగంలో ప్రఖ్యాతి చెందినాడు.

ఉ) **ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి.** 1

15. తెలుగులో కవిత్రయముచే మహాభారతం రచింపబడింది.

ఊ) **ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.** 1

16. తాత బొండుమల్లెలు కోశాడు. తాత వాటిని అమ్మి డబ్బు తెచ్చాడు.

ఋ) **ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి.** 1

17. ఈ సంవత్సరము వర్షములు పడినవి. ఈ సంవత్సరము పంటలు పండలేదు.

ౠ) **ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి.** 2

18. సలాంకొట్టు 19. అందె వేసిన చెయ్యి 20. తండోపతండాలు

indiavidya.com